పదిలో సత్తా చాటారు..

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులతో పాటు ప్రజాప్రతినిధులు అభినందించారు. ఉన్నత చదువులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పేర్కొన్నారు.



సాయిశ్రీతేజ షెహబాజ్

లింగంపేట: మండలంలో 95 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రామస్వామి తెలిపారు. లింగంపేట బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి సాయిశ్రీతేజ, మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థి షెహబాజ్ 10 జీపీఏ సాధించారు.



రంగవైష్ణవి

రాజంపేట: తలమడ్ల ప్రభుత్వ పాఠశాలకు చెందిన రంగవైష్ణవి 10 జీపీఏ సాధించినట్లు హెచ్ఎం అంజిల్‌రెడ్డి తెలిపారు. మండలంలో 99 శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు ఎంఈవో రామస్వామి తెలిపారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు విన్నూత్న, క్రిష్ణ సమఖ్యత 9.7, రాజంపేట బాలికల ఉన్నత పాఠశాలలో పిట్ల మహతి 9.7 జీపీఏ సాధించారు.



రామ్‌జీ

గాంధారి: గాంధారి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన రామ్‌జీ 10 జీపీఏ, ఎనిమిది మంది 9.3 జీపీఏ సాధించారని హెచ్ఎం వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు.



రసజ్ఞ

కామారెడ్డి రూరల్: గర్గుల్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని లోకోటి రసజ్ఞ పది జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతల రవితేజగౌడ్, హెచ్ఎం రాజనర్సింహా రెడ్డి, ఉపాధ్యాయులు వీరబ్రహ్మం, శ్యాంకుమార్, ఆంజనేయులు రసజ్ఞను అభినందించారు.

తాడ్వాయి: క్రిష్ణాజివాడిలోని మహాత్మ జ్యోతి బాపులే పాఠశాలకు చెందిన స్ఫూర్తి 10 జీపీఏ, బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో అంబీర్‌రుచిత 9.8, కరడపల్లి పాఠశాలలో చదివిన రిషిత్‌రాజ్ 9.7 జీపీఏ సాధించారు. తాడ్వాయి ఉన్నత పాఠశాలలో ఇద్దరు కవల పిల్లలు గుండ నవ్య 9.5, గుండ కావ్య 9.3 జీపీఏ సాధించినట్లు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు తెలిపారు.



స్ఫూర్తి అంబీర్‌రుచిత రిషిత్‌రాజ్ నవ్య కావ్య



స్పందన

పెద్దకొడప్‌గల్: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని స్పందన 9.7, వడ్లం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇందల్ సింగ్ 9.5, పెద్దకొడప్‌గల్ విద్యార్థి శివ ప్రసాద్ 9.5 జీపీఏ సాధించారు.



సాహితీ పల్లవి

ఎల్లారెడ్డి: పట్టణంలోని మోడల్ పాఠశాలకు చెందిన సాహితీ పల్లవి 9.8, సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో దయాదాస్, లోకేష్ 9.8 జీపీఏ సాధించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు.

సదాశివనగర్ మండలంలో..

సదాశివనగర్: మోడల్ స్కూల్‌కు చెందిన జి.అశ్విత, కాట్మండి వైష్ణవి, ఆర్. సంత్ కుమార్, జె.శ్రావణ్ రెడ్డి, జి.సుప్రిత్ రెడ్డి, బి. రాహుల్ 10 జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు.



వైష్ణవి



అశ్విత రాహుల్ సుప్రిత్‌రెడ్డి శ్రావణ్ రెడ్డి సంపత్‌కుమార్



ఫర్హానాబేగం అక్షయ

మాచారెడ్డి: మండలంలోని పాల్వంచ ఉన్నత పాఠశాలకు చెందిన అక్షయ, బిందు, పర్హానా బేగం, శ్రీలేఖలు 10 జీపీఏ సాధించారు. అదేవిధంగా ఆర్ ఆర్ టాలెంట్ పాఠశాలకు చెందిన విఘ్నేష్, యశ్వంత్, జుబేర్ 10 జీపీఏ సాధించి అందరి మన్ననలు అందుకున్నారు.



బిందు శ్రీలేఖ

నాగిరెడ్డిపేట: మండలంలో 94.41 శాతం ఉత్తీర్ణత సాధించారు. బంజరతండాకు చెందిన ధరావత్ కైలాష్ 10 జీపీఏ సాధించారు. గోపాల్‌పేట మోడల్‌స్కూల్ విద్యార్థి నాయికోటి క్రిష్ణ 9.8 జీపీఏ సాధించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

సదాశివనగర్: పద్మాజివాడి స్ప్రింగ్ ఫీల్డ్స్ పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ వీరభద్రప్ప వెల్లడించారు.

బీబీపేట: బీబీపేట పాఠశాలలో మనీష, మాందాపూర్ పాఠశాలకు చెందిన రాధిక, శృతి, కేజీబీవీలో ఇందు, మహాత్మ జ్యోతిబాపూలే గురుకులంలో నితిన్, పురుషోత్తం, శివమణి, గబ్బర్‌సింగ్, సునిల్, శివ పది జీపీఏ సాధించారు.

నస్రుల్లాబాద్: ఉమ్మడి బీర్కూర్ మండల టాపర్‌గా ధన్‌పాల్ ప్రీతి పది జీపీఏ సాధించారు.

బిచ్కుంద: జ్యోతిబాపూలే, మైనారిటీ గురుకుల పాఠశాల, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు 9.2 జీపీఏ సాధించారు.



తేజస్విని ఇఫ్రా అంజుమ్

బాన్సువాడ : బాన్సువాడ వాసవి పాఠశాలకు చెందిన తేజస్విని, ఇఫ్రా అంజుమ్, సింధు విద్యాలయంకు చెందిన రష్మిత 10 జీపీఏ సాధించారు. వీరిని ఎంఈవో నాగేశ్వర్‌రావు అభింధించారు.



సిద్దార్థ్

బాన్సువాడ రూరల్: మండలంలో 84 శాతం విద్యార్థులు పాసయ్యారు. తిర్మలాపూర్ జెడ్పీ పఠశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారు. కొత్తాబాది మోడల్ స్కూల్ విద్యార్థి బి.సిద్దార్థ్ 10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపల్ ఫకీరయ్య తెలిపారు. బోర్లం క్యాంపులోని సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో జి.తేజశ్రీ 9.8, కొయ్యగుట్ట సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థిని అమృత వర్షిణి 9.8, బోర్లం మైనార్టీ స్కూల్ విద్యార్థులు సంజన, తహసీన్, స్వరూపలు 9.5 జీపీఏ సాధించారు.



వైష్ణవి

భిక్కనూరు: మండలంలో పదో తరగతి విద్యార్థులు 98.10 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జంగంపల్లి హై స్కూల్‌కు చెందిన సీహెచ్ వైష్ణవి, జ్యోతిబాపూలే పాఠశాలలో చదివిని 14 మంది విద్యార్థినులు 10 జీపీఏ సాధించారు.

దోమకొండ: దోమకొండ బాలికల ఉన్నత పాఠశాలలో కీర్తి, శివాని, అంబారిపేటలో కుమ్మరి అశ్విత్, అభ్యుదయ పాఠశాల సన్మిత, సంఘమేశ్వర్ ఉన్నత పాఠశాలలో రుచిత, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో అఖిల, విద్యశ్రీ, మీనా 9.8 జీపీఏ సాధించారు.

క్లుప్తంగా

మృతి చెందిన కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం



కామారెడ్డి క్రైం: బాన్సువాడలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న సిద్ధ పోషెట్టి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆయన భార్య సిద్ధ శిల్పకి జిల్లా పోలీసు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇచ్చారు. ఈ మేరకు ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఆమెకు నియామకపత్రం అందజేశారు.

క్రమబద్ధీకరించక పోవడం అన్యాయం



కామారెడ్డి టౌన్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం క్రమబద్ధీకరించక పోవడం అన్యాయం అని పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్ రావు ఆరోపించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు ఆయన సంఘీభావం ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని పేర్కొన్నారు.

మొక్కలను సంరక్షించాలి



కామారెడ్డి రూరల్: ఎండ తీవ్రత దృష్ట్యా నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా సకాలంలో నీరు అందించాలని ఎంపీవో మలహరి సూచించారు. బుధవారం శాబ్దిపూర్ తండా గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతివనం, ఎవెన్యు ప్లాంటేషన్, కంపోస్టుషెడ్డును పరిశీలించారు.

సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపన



పిట్లం: మండలంలోని గౌరారం తండాలో బుధవారం జగదాంబ మాత సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన యజ్ఞంలో వంద మంది జంటలు పాల్గొన్నారు.

వైకుంఠరథం విరాళం



తాడ్వాయి: మండలంలోని బ్రాహ్మణపల్లిలో బుధవారం అదే గ్రామానికి చెందిన మర్రిబాపురెడ్డి తన తాత మర్రిఎల్లారెడ్డి జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్, దర్మారెడ్డి, గ్రామ పెద్దలు రామకృష్ణారెడ్డి, నర్సారెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అండగా ఉంటాం



రామారెడ్డి: అనాథ పిల్లలకు శిశు సంక్షేమ శాఖ అండగా నిలుస్తోందని జిల్లా బాలల సంరక్షణ అధికారిణి స్రవంతి అన్నారు. రామారెడ్డిలో ఏడాది కిందట తల్లి, మూడు రోజుల కిందట తండ్రిని కోల్పోయిన చిన్నారుల ఇంటికి స్రవంతి వెళ్లి వివరాలు సేకరించారు. వారి చదువు, సంరక్షణ భాధ్యత పూర్తిగా శిశు సంక్షేమశాఖ తీసుకుంటుందని తెలిపారు. సర్పంచ్ సంజీవ్, సోషల్ వర్కర్ వీణ పాల్గొన్నారు.

సేంద్రియ కూరగాయల దుకాణం ఏర్పాటు



కామారెడ్డి అర్బన్: సదాశివనగర్ మండలం కుప్రియాల్‌కు చెందిన ఆదర్శరైతు లొంక వెంకట్‌రెడ్డి కామారెడ్డిలోని చర్చి మైదానం వద్ద సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన కూరగాయల విక్రయ దుకాణం ప్రా రంభించారు. రామారెడ్డి ఎంపీపీ దశరథ్ రెడ్డి, సదాశివనగర్ మాజీ జడ్పీటీసీ పి.రాజేశ్వర్‌రావు, మద్దికుంట సర్పంచ్ రాంరెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

ఎల్లారెడ్డి: వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన కాంగ్రెస్ నాయకుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పీసీసీ కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ సభ్యత్వం కల్గి ఉండి మృతి చెందినవారి కుటుంబ సభ్యులకు బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ప్రమాద బీమా చెక్కులను ఆయన అందజేశారు. మండలంలోని మత్తమాలకు చెందిన నారాయణరెడ్డి, హాజీపూర్‌కు చెందిన సభావత్ శేఖర్, లింగంపేట మండలం రాంపూర్ గడ్డకు చెందిన దేవల్ల పోచయ్య మృతి చెందిన విషయం తెలిసిందే. వైస్ ఎంపీపీ నర్సింలు, నాయకులు జనార్దన్‌రెడ్డి, అఫీజ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



బీమా చెక్కులను అందిస్తున్న పీసీసీ కార్యదర్శి

‘కంటి వెలుగు’లో పరీక్షలు చేయించుకోవాలి



కోనాపూర్‌లో కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



పద్మాజివాడిలో..

బాన్సువాడ రూరల్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో కంటి సమస్య ఉన్న వారు పరీక్షలు చేయించుకోవాలని రైతుబంధు జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి సూచించారు. మండలంలోని కోనాపూర్‌లో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కంటి సమస్యలు ఉన్నవారికి కంటివైద్య నిపుణులు కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రత్నం, సర్పంచ్ రమణారావు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, ఎంపీటీసీ హన్మాండ్లు, నాయకులు గోపాల్ రెడ్డి, మహ్మద్ ఎజాస్, సాయిలు, అంజాగౌడ్, రాములు పాల్గొన్నారు.

రాజంపేట: కంటి వెలుగు శిబిరాన్ని గుడితండాలో ఎంపీపీ లింగాల స్వరూప, జెడ్పీటీసీ కొండహన్మండ్లు, సర్పంచ్ దేవిదాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవిసింగ్, క్యాంపు ఆఫీసర్ మనోజ్ పాల్గొన్నారు.

సదాశివనగర్: మండలంలోని పద్మాజవాడి గ్రామంలో ఎంపీపీ అనసూయ, జడ్పీటీసీ నర్సింలు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మడపెద్ది కవిత ఆనంద్, ఉప సర్పంచ్ రజియొద్దిన్, ఎంపీటీసీ జూకంటి సుజాత, వీడీసీ చైర్మన్ రఫిక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఎమ్మెల్యేలను తొలగించాలి

కామారెడ్డి అర్బన్: దళిత బంధు పథకం మంజూరులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేను తక్షణమే తొలిగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. దళిత బంధులో అవినీతి జరిగినట్టు సీఎం కేసీఆర్ ప్రకటించినా బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని జిల్లా అధ్యక్షుడు ఆర్.బాగయ్య ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు కె.పద్మారావు, పర్వయ్య, శివాని, సాయిబాబా, నాగరాజు, వేణు, యాదగిరి, నగేష్, చరణ్, మల్లేష్, కిషన్, మానయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి



అంతంపల్లిలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్ విండో అధ్యక్షుడు



అల్లాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం..

భిక్కనూరు: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మక్కలను విక్రయించాలని అంతంపల్లి సింగిల్‌విండో అధ్యక్షుడు వలకొండ వెంకట్‌రెడ్డి కోరారు. బుధవారం ఆయన అంతంపల్లిలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుమోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంత్‌రెడ్డి, సీఈవో శ్రీనివాస్, నాయకులు అలకొండ గంగారెడ్డి, పున్న గంగయ్య, సంజీవరెడ్డి, ధర్మారెడ్డి, విరోభ, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పిట్లం: మండలంలోని అల్లాపూర్‌లో సహకార సంఘం చైర్మన్ నారాయణరెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి హన్మండ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్: దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పిరి వెంకటి, వైస్ చైర్మన్ కుంబాల రవియాదవ్ రైతులకు సూచించారు. బుధవారం కామారెడ్డి గాంధీ గంజ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు బండారి నర్సారెడ్డి, మల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ నిట్టు లింగారావు, నిట్టు వెంకట్‌రావు, గబ్బుల లక్ష్మీపతి, కొక్కొండ రవి, ఏవో శ్రీనివాస్‌రావు, మట్టెమల్ల లింగం, ఏడీఏ అపర్ణ పాల్గొన్నారు.

లారీల కొరత లేకుండా చూడాలి



ఆర్డీవో రాజాకు వినతి పత్రం అందజేస్తున్న సహకార సంఘం చైర్మన్ శఫ్థంరెడ్డి

పిట్లం: ధాన్యం తరలించేందుకు లారీల కొరత లేకుండా చూడాలని సహకార సంఘం చైర్మన్ శఫ్థం రెడ్డి, రాంపూర్ సర్పంచ్ నారాయణరెడ్డి రైతులతో కలిసి బాన్సువాడ ఆర్డీవో రాజా గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు.

4,420 మందికి కంటి పరీక్షలు

కామారెడ్డి టౌన్: జిల్లా బుధవారం నిర్వహించిన కంటి వెలుగు శిబిరాల్లో 4,420 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన 360 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. దీంతో జిల్లాలో ఇప్పటి వరకు 3,92,613 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 58,359 మందికి కంటి అద్దాలను అందజేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 89.90శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

వీవోఏలకు అండగా ఉంటాం



నాగిరెడ్డిపేట: న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సమ్మెబాట పట్టిన వివోఏలకు అండగా ఉంటామని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. నాగిరెడ్డిపేటలో వివోఏలు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివోఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ఆయనవెంట బీజేపీ మండల అధ్యక్షుడు హన్మాండ్లు, నాయకులు మధుకర్, గంపల వెంకన్న, వసంత్ రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రోడ్లు



కోతకు గురైన మేనూర్, మొగా రోడ్డు



మద్నూర్, పెద్ద శక్కర్గా రోడ్డుపై ఏర్పడ్డ గుంతలు

మద్నూర్: మండలంలోని పెద్ద శక్కర్గా, కోడిచిర, చిన్న ఎక్లార, మొగా గ్రామాలకు వెళ్లే రోడ్లు ప్రమాదకరంగా మారాయి. దీంతో వాహనదారులు తరచూ రోడ్డు ప్రమాదాలకు గురౌతున్నారు. మండలంలోని మేనూర్ నుంచి మొగా గ్రామానికి వెళ్లే రెండు వరుసల రహదారి ఒక పక్క కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఎదురుగా వాహనం వస్తే ఎలాంటి ప్రమాదానికి గురౌతామేమోనని వాహనదారులు పేర్కొంటున్నారు. మద్నూర్ నుంచి పెద్ద శక్కర్గా, చిన్న ఎక్లార, కోడిచిరకు వెళ్లే రహదారులు పూర్తిగా చెడిపోయి గుంతలు ఏర్పడ్డాయి. మరమ్మతు చేపట్టాలని కోరుతున్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కామారెడ్డి అర్బన్/కామారెడ్డి టౌన్ /సదాశివనగర్: రాష్ట్ర కల్లు గీత కార్మికుల కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పల్లె రవికుమార్‌గౌడ్‌ను కామారెడ్డి పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు గోపిగౌడ్, ప్రతినిధులు ఆర్.హరి కిషన్ గౌడ్, డైరెక్టర్‌లు ఎస్.శ్రీధర్‌గౌడ్, నారాయణ్ గౌడ్, అమర్ గౌడ్ హైదరాబాద్ వెళ్లి సన్మానించారు. గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు రవికుమార్ గౌడ్‌ను కోరారు.



పల్లె రవికుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న గౌడ సంఘం నేతలు

సంక్షిప్తం

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

లింగంపేట: మండల కేంద్రంలో బుధవారం రూ. 93 లక్షలతో బీటీ రోడ్డు పనులను జెడ్పీటీసీ శ్రీలత ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ నుంచి పెద్దవాగు వరకు రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. ఎంపీపీ గరీబున్నిసాబేగం, సర్పంచ్ బొల్లు లావణ్య, సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కొడ రవి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దివిటి రమేశ్, ఆర్ అండ్‌బీ డీఈ నారాయణ, ఏఈ రవితేజ, నహీం, రాంరెడ్డి, సందీప్, సంతోష్‌రెడ్డి, నర్సింలు, లక్ష్మన్ పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని జంగమాయిపల్లి, మల్కాపూర్‌లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో నారాయణ బుధవారం పరిశీలించారు. ఉపాధి పనులకు కూలీలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.

చుక్కాపూర్ ఆలయంలో వాస్తు పూజ

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా బుధవారం వాస్తు పూజ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మినుకూరి రామ్ రెడ్డి, సర్పంచ్ సౌజన్య, ఎంపీటీసీ రూపాదేవి, ఆలయ కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి విరాళాలు

పిట్లం: మండలంలోని పోతురెడ్డిపల్లి హనుమాన్ ఆలయం అభివృద్ధి కోసం పిట్లంకు చెందిన వకీల్ రాంరెడ్డి, కొండ రవీందర్, కొండ సుదీర్, కుమ్మరి విట్టల్, ఉప్పరి బాలయ్య రూ. 5,116 చొప్పున విరాళాలను ఆలయ నిర్వహకులు తేజ స్వామికు అందజేశారు.

అనారోగ్యంతో సొసైటీ డైరెక్టర్ మృతి

రాజంపేట: రాజంపేట ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ కోతి గంగయ్య బుధవారం అనారోగ్యంతో మరణించారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే.

మైనారిటీ రుణాలకు ఇంటర్వ్యూలు

ఎల్లారెడ్డి: మైనారిటీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో నారాయణ తెలిపారు.

జంగంపల్లి వీడీసీ అధ్యక్షుడి నియామకం

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి వీడీసీ చైర్మన్‌గా పుల్లూరి శివలింగం ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు.

శ్మశానవాటికలో పనుల పరిశీలన

కామారెడ్డి టౌన్: పట్టణంలోని 13వ వార్డు స్మశాన వాటికలో జరుగుతున్న పనులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిట్టు వేణుగోపాల్‌రావు, కౌన్సిలర్ శంకర్‌రావులు బుధవారం వారు పరిశీలించారు.

ఫ్యాక్టరీని మూసేయాల్సిందే

భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ ద్వారా వెలువడుతున్న విష వాయువుతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, అందుకు ఫ్యాక్టరీని మూసేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కాచాపూర్ వీడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు కుమ్మరి శాలివాహన సంఘం ప్రతినిధులు మద్దతు ప్రకటించారు. విజయ పాడి రైతుల సంఘం అధ్యక్షుడు ఊడెం గాలిరెడ్డి ఆధ్వర్యంలో పాడిరైతులు సంఘీబావం ప్రకటించారు.